# అంకుర సంస్థలకు పెట్టుబడుల సేవలు

అంకుర సంస్థలతో పాటు వినూత్న వ్యాపార ఆలోచనలతో ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అండగా నిలిచేందుకు 'ఏంజెల్ పెట్టుబడులు' పెట్టే సంస్థ ఒకటి హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటైంది.

Published : 19 May 2023 01:49 IST

## హైదరాబాద్ కేంద్రంగా 'వశిష్ట ఏంజెల్స్' ఏర్పాటు

ఈనాడు, హైదరాబాద్: అంకుర సంస్థలతో పాటు వినూత్న వ్యాపార ఆలోచనలతో ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అండగా నిలిచేందుకు 'ఏంజెల్ పెట్టుబడులు' పెట్టే సంస్థ ఒకటి హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటైంది. వశిష్ట ఏంజెల్స్ అనే ఈ సంస్థను ఆర్థిక రంగ నిపుణులు, ప్రాక్టీసింగ్ వాల్యూయర్స్, సీఏ- సీఎస్- మేనేజ్‌మెంట్ విభాగాల సలహాదార్లు 'లాభాపేక్ష లేని కంపెనీ'గా ఏర్పాటు చేశారు. ఇప్పటికే 200 అంకుర సంస్థల నెట్‌వర్క్‌తోపాటు 10 మంది ఏంజెల్ ఇన్వెస్టర్లు తమతో ఉన్నట్లు వశిష్ట ఏంజెల్స్ మెంటార్, సహ-వ్యవస్థాపకుడైన శివ పెద్దిభొట్ల తెలిపారు. మూలధన నిధులు కావలసిన అంకుర సంస్థలు వశిష్ట ఏంజెల్స్‌ను సంప్రదించి తమ అవసరాలను తెలియజేస్తే, తమతో ఉన్న ఇన్వెస్టర్లకు ఆ ప్రతిపాదనను తెలియజేస్తామని, రెండు మూడు దఫాలుగా సంప్రదింపుల అనంతరం ఆ పెట్టుబడి ప్రతిపాదన కార్యరూపం దాల్చే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. పెట్టుబడులు ఆశిస్తున్న కంపెనీల ప్రతినిధులు, ఇన్వెస్టర్లతో ప్రతి నెలా ఒక సమావేశం నిర్వహిస్తామని, తద్వారా కొన్ని ప్రతిపాదనలు ఖరారవుతాయని అన్నారు.